జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 22-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 317 పేజీలు: 4 వెల : రూ.7

## స్పా సెంటర్ల నిర్వాహకులపై...
# పోలీసుల ఫైర్

* 'వార్త' కథనానికి స్పందించిన పోలీసులు
* ఇప్పటికే కొందరికి నోటీసులు ఇచ్చాం
* నిబంధనలు పాటించకపోతే సీజ్ చేస్తాం
* టూ టౌన్ సీఐ ఈశ్వర్ ప్రసాద్

**శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 21 (వార్త):** నగరంలో స్పా సెంటర్ల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.. స్పాల పేరుతో బ్యూటీ థెరపీ, ఆయుర్వేదిక్ మసాజ్ పేరుతో వ్యాపార సంస్థలు పుట్టుకొస్తున్నాయి. సరైన అనుమతుల్లేకుండా, యువతను ఆకట్టుకునే ప్రకటనలతో కొత్తగా స్పా సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.. అని 'జాతీయ వార్త'లో వచ్చిన కథనానికి పోలీసులు సీరియస్‌గా స్పందించారు. స్పా సెంటర్లపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్టు ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు వస్తే తమ బండారం ఎక్కడ బయటపడుతుందోనని కొందరైతే స్పా సెంటర్లను సోమవారం మూసివేశారు.



### సీఐ ఏమన్నారంటే..

నగరంలోని స్పా సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని సీఐ ఈశ్వర్ ప్రసాద్ 'వార్త'కు తెలిపారు. ప్రతి స్పా సెంటర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ట్రైనీస్‌తో నిర్వహించాలని ఆదేశించామన్నారు. గతంలో పలు సెంటర్లకు వెళ్లి తనిఖీలు చేశామని తెలిపారు. అక్కడున్న సిబ్బందికి కౌన్సెలింగ్ కూడా చేశామన్నారు. నిర్వాహకులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మాట్లాడడం జరిగిందన్నారు. రెండు స్పా సెంటర్లకు నోటీసులు ఇవ్వనున్నామన్నారు. స్పా సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, ఎవరైనా నిబంధనలు పాటించకపోయినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సీజ్ చేస్తామన్నారు. స్పా సెంటర్ల నిర్వాహకుల వల్ల ఇబ్బందులకు గురైనట్టయితే తనను నేరుగా సంప్రదించవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.



పుట్టగొడుగుల్లా.. స్పా సెంటర్లు!

* స్పా సెంటర్లలో అనైతిక కార్యకమాలు * మసాజ్ సెంటర్లు జిల్లాలో అనధికారికంగా నిర్వహణ * యువతను ఆకట్టుకునేలా ప్రకటనలు * పర్యవేక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు * చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 20 (వార్త): మారుతున్న కాలాన్ని బట్టి విలాసవంతమైన జీవితానికి శ్రీమంతులు, యువత అలవాటు పడ్డారు. శ్రీకాకుళం నగరంలో కూడా మసాజ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. కొన్ని మసాజ్ సెంటర్లలో కస్టమర్లకు మసాజ్ మాత్రమే చేస్తున్నారు. కొన్ని మసాజ్ సెంటర్లలో అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చాలా కాలంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. యువతకు ఆకట్టుకునేలా ప్రకటనలు చేస్తూ మసాజ్ సెంటర్లకు రప్పిస్తున్నారు. చాలా వరకూ స్పా సెంటర్లు అనధికారికంగానే నిర్వహిస్తున్నారు. బయట పేరొకటి.. లోపల చేస్తున్నది మరొకటి అన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఇంతకాలం కొందరు అధికారులు చూసిచూడనట్లు వదిలేశారని, కొందరు మసాజ్ సెంటర్‌ల నిర్వాహకుల దగ్గర మామూలు వసూలు చేసి వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. స్పాలపై పర్యవేక్షణ లేకపోవడం, రెగ్యులర్ తనిఖీలు లేకపోవడంతో నిర్వాహకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్వయంగా శ్రీకాకుళం నగరంలోని లాడ్జీలకు వెళ్లి రికార్డులు తనిఖీ చేసి, జిల్లావ్యాప్తంగా లాడ్జీలపై దాడులు చేయించారు. ఇదేవిధంగా మసాజ్ సెంటర్లపై దృష్టి ... పలువురు పేర్కొంటున్నారు.

గతంలో కొన్ని సంఘటనలు..

ప్రస్తుతం 'స్పా' పేరుతో నడుస్తున్న కేంద్రాల్లో అసా... కార్యకలాపాలు, వ్యభిచార వ్యవహారాలు ఎక్కువైపోతున్నాయి. రా... అనేక జిల్లాల్లో ఇటీవలి కాలంలో పోలీసులు నిర్వహించిన దా... వాస్తవాలను బహిర్గతం ...

2023 ఏప్రిల్ 10న ఒంగోలులో ఒక స్పాలో జరిగిన పోలీస్ దాడిలో ... మహిళలు, 4 మంది పురుషులు వ్యభిచారంలో పాల్గొంటూ ప... 2023 జూన్ 5న తిరుపతిలో రేణిగుంట రోడ్డులో నడుస్తున్న ప్రముఖ స్పాలో ... దాడిచేసి, రెడ్ లైట్స్, విడిపోయిన గదులు, ఖాళీ రిజిస్టర్‌లు ... 2023 అక్టోబర్ 12న హైదరాబాద్, కూకట్‌పల్లి కెపిహెచ్‌బి లోని ఒక స్పాలో, కస్ట... పోలీసుల బోగస్ ఆపరేషన్‌లో వ్యభిచార ముఠా దొరికిపోయింది. ముగ్గు... రక్షించబడ్డారు. 2024 జనవరి 7న మసాబ్ ట్యాంక్, హైదరాబాద్‌లో స... నడుస్తున్న కేంద్రంపై జరిగిన దాడిలో 4 మంది మహిళలు బయటపడగా, ... పోలీసులు అరెస్ట్ చేశారు. 2024 మార్చి 2న కృష్ణా జిల్లా, గుడివాడలో ఒక ... స్పాలో దాడిచేసిన పోలీసులు, సంబంధిత వ్యక్తుల వద్ద లైసెన్సులు లేవ... నమోదు చేశారు. అలాగే విశాఖలో పలు మసాజ్ కేంద్రాల్లో పోలీసులు ...

# నాణ్యత.. నీటిపాలు!

* పలాస నియోజకవర్గంలో జోరుగా కల్తీ నీటి దందా
* నకిలీ లేబుళ్లను వాటర్ బాటిళ్లపై అంటించి అమ్మేస్తున్న నిర్వాహకులు
* కొరవడిన అధికారుల పర్యవేక్షణ
* కల్తీ నీరు తాగి అనారోగ్యం పాలవుతున్న ప్రజలు




**పలాస, ఏప్రిల్ 21(వార్త):** వేసవిలో ఎండలు మండుతుండడంతో వాటర్ బాటిళ్లకు మంచి డిమాండ్ ఉంది. దీన్ని ఆదునుగా చేసుకొని కొందరు నాణ్యతకు నీళ్లొదులుతున్నారు. ప్రజల నుంచి వస్తున్న గిరాకీకి అనుగుణంగా వ్యాపారులు కల్తీ లేబుళ్లను వాటర్ బాటిల్స్‌పై అంటించి అమ్మేస్తు కాసులు చేసుకుంటున్నారు. బిస్లరీకి బదులు బిల్‌సరి, కెన్‌లీకి బదులు కెల్నే అనే డూప్లికేట్ వాటర్ బాటిళ్లపై లేబుళ్లు అంటించి మోసపుచ్చుతున్నారు. లొద్దభద్ర కేంద్రంగా కొందరు చేస్తున్న నిర్వాకం వల్ల కల్తీ నీరు తాగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కనీస నిబంధనలు పాటించకుండా తాగు నీటిని కల్తీ చేసి విచ్చలవిడిగా అమ్మకాలు చేపట్టి సొమ్ములు చేసుకుంటున్నారు. పలాస నియోజకవర్గం లో పలు ప్రధాన కేంద్రాలలో గుర్తింపు లేని కంపెనీలు మినరల్ వాటర్ తయారీ, విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. కంపెనీల చట్టం ప్రకారం ఐఎస్ఐ మార్క్ పొందని కంపెనీలు తయారు చేసే మినరల్ వాటర్ విక్రయాలను నిషేధించినప్పటికి పలాస నియోజకవర్గంలో చాలా చోట్ల చలామణి అవుతుంది.



అనధికార కంపెనీలతో తయారు అయిన ఐఎస్ఐ మార్కులు లేని నీటి బాటిల్స్, పాకెట్స్ విక్రయాలు జరుగుతున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. చాలామంది వ్యాపారులు అనధికారికంగానే మినరల్ వాటర్ ప్యాకెట్లను, బాటిల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. కలుషితనీటిని నింపడంవల్ల నీటిని తాగేవారు అనారోగ్యానికి గురవుతున్నారు. నీటి ప్యాకెట్లపై, బాటిళ్లపై తేదీ, బ్యాచ్నెంబర్ ఉండడం లేదు. ఇటువంటి అక్రమ వ్యాపారులను అరికట్టేందుకు వున్న ఆహార కల్తీనిరోధక శాఖ అంతంత మాత్రంగానే దాడులు చేస్తుందన్న విమర్శలు ఉన్నాయి. ఈ ప్యాకెట్లు, బాటిల్స్ అమ్మకంతో లాభాలు కూడా జోరుగా వుండడంతో షాపులు వారు కూడా వీటి అమ్మకంపై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్న ఇటువంటి అమ్మకాలను నిరోధించాల్సిన అవసరం వుంది పట్టణ ప్రజలు అంటున్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## జిల్లాలో నేడు జల వనరుల శాఖా మంత్రి పర్యటన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 21(వార్త):** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా టెక్కలికి చేరుకుని, మధ్యాహ్నం 2.30 గంటలకు వంశధార ఎడమ కాలువ (ఎల్‌బీసీ)ను, మదనగోపాలపురంలో పునరావాస కాలనీని పరిశీలిస్తారు. అనంతరం సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకుని, సాయంత్రం 5.30 గంటలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు మీడియా ప్రతినిధులతో మాట్లాడి, రాత్రి 7.00 గంటలకు విశాఖపట్నంకు బయలుదేరనున్నారు.

## అందుబాటులోకి .. ఆధార్ సేవలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 21(వార్త):** ఆధార్ సేవలు అరసవిల్లి సబ్ పోస్ట్ ఆఫీస్‌లో అందుబాటులో ఉన్నాయని సబ్ పోస్ట్‌మాస్టర్ కె.హరి తెలిపారు. అవసరమైన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# తాబేళ్ల మృతిపై సమగ్ర దర్యాప్తు

**- తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు - ఎమ్మెల్యే గొండు శంకర్ -శ్రీకూర్మ క్షేత్ర సందర్శన - వివరాల సేకరణ**





**గార, ఏప్రిల్ 21(వార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీకూర్మం దేవస్థానంలో నక్షత్ర తాబేళ్ల మృతి, దహనం చేసిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపడతామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని శ్రీకూర్మం నక్షత్ర తాబేళ్లను ఆలయ ఈవో కార్యాలయం వెనుక దహనం చేసిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. అలాగే ఆలయంలో ఎన్ని తాబేళ్లు ఉన్న దానిపైన ఆరా తీశారు. తాబేళ్ల సంరక్షణ చేపడుతున్న గ్రీన్ మెర్సీ సంస్థ లెక్కల ప్రకారం 212 తాబేళ్లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఆలయ ఆవరణలో అన్నే తాబేళ్లు ఉన్నాయని ఎమ్మెల్యే వివరించారు. దహనం చేసిన తాబేళ్లను అవశేషాలను సేకరించి పశుసంవర్ధక శాఖ అధికారులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారన్నారు. ఉన్నవాటికి ఏమైనా వ్యాధులు ఉన్నాయో అనే దానిపై కూడా అధికారులు పరీక్షలు జరుపుతున్నారని వివరించారు. తాబేళ్లను ఎవరు దహనం చేశారో తమకు తెలియని ఆలయ అధికారులు, సిబ్బంది చెబుతున్నారని, తాబేళ్లను దహనం చేసిన ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి దోషులకు గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రం పాటించడంతో పాటు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.





## ‘మీ కోసం’కు 154 వినతులు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 21(వార్త):** ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరం వేదికైంది. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో “మీ కోసం” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి మొత్తం 154 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, వాటిలో కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన అంశాలను సంబంధిత శాఖలకు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినతులపై స్పందన తెలపడం పట్ల హాజరైన ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఆయా శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 79 అర్జీలు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 21(వార్త):** జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమంలో 79 ఫిర్యాదులు అందాయి. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ(అడ్మిన్) కెవి రమణ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, పరిష్కార కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్స్ ద్వారా తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ క్రమంలో అదనపు స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి..!




**పలాస, ఏప్రిల్ 21(వార్త):** ఉన్న ఊరిలో ప్రభుత్వ స్కూల్, కాలేజీ వద్దనుకుని డబ్బులు పెట్టి బయటకు వెళ్లాలనుకునే తల్లిదండ్రులు, విద్యార్థులు ఒకసారి ఆలోచించండి లేనిపోని గొప్పలకు పోయి తిప్పలు పడొద్దు అంటూ వినూత్నంగా సోమవారం పలాస మండలంలోని, బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాలలో, ఆరు నుంచి పదో తరగతికి కొత్త అడ్మిషన్లు కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, బ్రాహ్మణతర్లా గ్రామంలో, ప్రాథమిక పాఠశాలకు వెళ్లి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటా ప్రచారాన్ని కూడా నిర్వహించారు. ఆధునిక సాంకేతిక ఐఎఫ్పి ప్యానల్ తరగతి గదులు, అటల్ టింకరింగ్ ప్రయోగశాల, విశాలమైన క్రీడా మైదానం, ఆంగ్ల మాధ్యమం విద్యతో పాటు ఉచితంగా యూనిఫామ్, బెల్ట్ , షూ, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీ, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం నాణ్యమైన బోధన అందించే సుశిక్షితులైన ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే సాధ్యం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు, విద్యాకమిటీ చైర్మన్ ఆర్. బాలశంకరం, ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు, మధుబాబు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మలోచనం, జనార్ధన రావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, యామిని, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, మధుసూదన్ పాల్గొన్నారు.

## అస్సాంలో ఘనంగా ఆంధ్రుల కలయికోత్సవం

**పలాస, ఏప్రిల్ 21(వార్త):** వజ్రపుకొత్తూరు మండలం, అక్కుపల్లి గ్రామస్థులు అస్సాం రాష్ట్రం, దులియాజన్లో శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రవాస ఆంధ్రుల కలయకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో పూణీతమై అసువులు బాసిన మహానుభావులు స్మృతులను స్మరించుకుంటూ వారి కుటుంబాలను సన్మానించామని శ్రీ రామా సేవా సంఘం అధ్యక్షుడు పొట్టి సాంబమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు చూపరులను అలరించాయి. జీవనోపాధి రీత్యా అస్సాంలో స్థిరపడి మేమంతా ఐక్యమత్యంతో ప్రతీ ఏడాది వార్షిక కలయికోత్సవం నిర్వహించడమేకాకుండా, స్వగ్రామాలలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి పనుల్లో తమ వంతు ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తుంటామని సంఘ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పొట్టి తిరుపతి రావు, కోశాధికారి లండ నరేష్, ఉపాధ్యక్షుడు మోస ఈశ్వరరావు, కోశాధికారి గుంటి గోపాల కృష్ణ, ఉప కార్యదర్శి బర్రి జోగారావు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



# కంప్యూటర్ నైపుణ్యాలపై అవగాహన





**శ్రీకాకుళం, ఏప్రిల్ 21(వార్త):** శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) నందు “స్టూడెంట్ ఔట్రీచ్ కార్యక్రమం”లో భాగంగా “కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్” విభాగం వారు కంప్యూటర్ నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థులు తమ బోధనా నైపుణ్యా లను మెరుగుపరుచుకుంటారని, ఇటువంటి కార్యక్ర మాలను మరిన్ని ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో “పేరంటల్ కంట్రోల్ యాప్’లపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఇంటర్మీడియట్ విద్యార్థినుల తల్లిదండ్రులకు డిజిటల్ భద్రత, పిల్లల ఆన్లైన్ హంగామా నియంత్రణ, ఇంకా పురోగమిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పిల్లల డేటా రక్షణ, మొదలైన అంశాలపై విలువైన సమాచారాన్ని తల్లిదండ్రులకు అందజేశారు. విద్యార్థినులు కంప్యూటర్ బేసిక్స్ ,ఎమ్మెస్ ఆఫీస్ వాడకం ఇంటర్నెట్ సురక్షితంగా వాడడం డిజి టల్ సి మొదలైన అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని డిగ్రీ విద్యార్థుల చేత ప్రాక్టికల్ ప్రదర్శన, ఇంటరాక్టివ్ సెషన్లతో చక్కగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ విద్యార్థినులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కృష్ణవేణి, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ అధ్యాపకులు ఐ.శ్రీలక్ష్మి, డాక్టర్ ఎస్. వాణికుమారి, ఎస్.మాధవీలత, వి.శైలజ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్.కృష్ణారావు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ఐఐఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ముకుందరావుకు ఆహ్వానం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 21(వార్త):** వచ్చే నెల 10, 11వ తేదీల్లో ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలను ఏలూరు జిల్లాలోని ఏలూరులో మహాలక్ష్మీ గోపాలస్వామి కళ్యాణమండపం నందు నిర్వహిస్తున్నారు. ప్రపంచ నలుమూలల నుంచి అనేక సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన కవులు, రచయితలు, కళాకారులతో అనేకమంది నేడు ఈ ప్రపంచ సాహితీ సంబరాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఐఐఐటీ – శ్రీకాకుళం తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్, జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్, కవి, వక్త, వ్యాస రచయిత డా. పెద్దింటి ముకుందరావుయిఅ ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొపెసర్ కె.వి.జి.డి బాలాజీ, ఏవో ముని రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



## పదో వార్డు లో సమస్యలు పరిష్కరించండి

**పలాస, ఏప్రిల్ 21(వార్త):** పలాస – కాశీబుగ్గ మున్సిపాలిటీ లోని 10వ వార్డు లో నెలకొన్న సమస్యలు పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని చైర్మన్ బల్ల. గిరిబాబు, కమిషనర్ ఎన్. రామారావు ను కౌన్సిలర్ ఎస్. గీతారవి విజ్ఞప్తి చేశారు. సోమవారం మునిసిపల్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారికి అందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ తాను కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి దేశబట్టి నుంచి కాశీగుండం వరకు సిసి రహదారి ఏర్పాటు చేయాలని, జక్కర గుండం కు స్నానాలు రేవులతో పాటు పార్కుగా అభివృద్ధి చేయాలని కోరామని అన్నారు. పారసంబ లో పాఠశాల నుంచి ముత్యాలు పోలమ్మ గ్రామ దేవత ఆలయం వరకు సిసి రహదారి, దళిత వీధిలో విద్యుత్ పోల్స్ , సిసి రహదారి ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారి నుంచి గ్రామం వరకు గల సిసి రహదారి మరమ్మతులు చేపట్టి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ అనేక మార్లు చైర్మన్, కమిషనర్ కు వినతులూ సమర్పించడం జరిగిందన్నారు. చివరి ఏడాది లో నైనా కొన్నింటి నైనా పరిష్కారం చేయాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మంగళవారం కమిషనర్ ఎన్. రామారావు పారసాంబ లో పర్యటించి సమస్యలు గుర్తించి పరిష్కరానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

## లింబుగాంలో అభివృద్ధి పనులు ప్రారంభం




**మందస, ఏప్రిల్ 21(వార్త):** మందస మండలంలోని లింబుగాం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామస్థుల ఆర్థిక సహకారంతో సుమారు 2లక్షల విలువ గల 33 మీటర్లల ప్రహరీ గోడను మందస మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మణ రావు ప్రారంభించారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలైన తాత్కాలిక వంటగది, రెండు తరగతి గదులకు గ్రిల్స్, విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక సహకారంతో పాఠశాలకు వేసిన రంగులను కూడా ప్రారంభించి, పాఠశాల పట్ల గ్రామస్థులకు ఉన్న విధేయతను కొనియాడారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు తగు సూచనలను, సలహాలను ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాగే పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గున్న రాజు, ఉపాధ్యాయులు తాతారావు, మన్మధరావు, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటరావు, వైస్ చైర్మన్ విజయమోహనరావు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 14 దరఖాస్తులు

**పలాస, ఏప్రిల్ 21(వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) మొత్తం 14 దాకా వచ్చేయని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. సోమవారం పురపాలక సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంనకు 14 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఆస్థి పన్ను పేరు మార్పు , డెత్ సర్టిఫికెట్లు, బర్త్ సర్టిఫికెట్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలాస వద్ద స్పీడ్ బ్రేకర్ కొరకు దరఖాస్తులు వంటి పలు సమస్యలపై మొత్తం -14 దరఖాస్తులు రాగా అందులో డెత్ సర్టిఫికెట్లు కొరకు - 5,ఆస్థి పన్ను పేరు మార్పు కొరకు - 2, బర్త్ సర్టిఫికెట్ కొరకు- 6, పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద స్పీడ్ బ్రేకర్ కొరకు - 1 దరఖాస్తు అందినవి. ముఖ్యంగా మంచినీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల వారు త్రాగునీరు కొరకు మున్సిపల్ కమిషనర్ వారిని నేరుగా సంప్రదించ వచ్చునని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.




# దళిత యువకుడిపై జనసేన నేత దాడి

**-సొంత పార్టీ కార్యకర్తపైనే కక్షతో చితక్కొట్టిన రాజాం ఏఎంసీ చైర్మన్ భర్త సురేష్‌బాబు**

**-కులం పేరుతో దూషణ**

**-అట్రాసిటీ కేసు నమోదు**

**-డీఎస్పీ దర్యాప్తు**

**-ఘటన వాస్తవమని తేలిన వైనం**



బాధితుడు చిత్తిరి నాగరాజు



నిందితుడు పొగిరి సురేష్‌బాబు

**రాజాం, ఏప్రిల్ 21(వార్త):** సొంత పార్టీ నేతలపైనే కత్తికట్టిన ఆ నేత దాడికి తెగబడ్డాడు. పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆ యువకుడిని చితక బాదాడు. అంతేగాక తన అనుచరులను ఉసిగొల్పి, ఓ దళితుడిపై అమానవీయంగా దాడి చేయించాడు. కులం పేరుతో దూషించాడు. వివరాలిలా ఉన్నాయి.

రాజాం – బొబ్బిలి సెంటర్‌లోని ఆర్‌కే కాంప్లెక్స్‌లో ఆదివారం మధ్యాహ్నం జనసేన సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ విషయం జిల్లా స్థాయి నాయకుల ద్వారా తెలుసుకున్న ఒమ్మి గ్రామస్తుడు, జనసేన కార్యకర్త చిత్తిరి నాగరాజు తన కార్డు కోసం అక్కడికి వెళ్లాడు. అయితే ఆయనను అక్కడ చూసిన జనసేన నేత, రాజాం ఏఎంసీ చైర్మన్ భర్త పొగిరి సూరిరావు అలియాస్ సురేష్ మాష్టర్.. నీవు ఎందుకు ఇక్కడికి వచ్చావని నిలదీశాడు. దళితుడివంటూ దూషిస్తూ.. మెడ పట్టుకొని తోసేసి, కాళ్లతో తన్నాడు. తన అనుచరులను ఆ దళిత యువకుడిపైకి ఉసిగొల్పి, చితక్కొట్టమని పురమాయించాడు. దీంతో వారు ఆయనపై విచక్షణా రహితంగా కొట్టారు. ఆ యువకుడు ప్రాణ భయంతో అక్కడి నుంచి పరారై, జనసేన నాయకులకు విషయాన్ని తెలియజేశాడు. అనంతరం రాజాం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై ఎస్ఐ రవికిరణ్ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీనిపై చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు సోమవారం సంఘటనా స్థలంలో విచారణ జరిపారు. దళిత యువకుడిపై పొగిరి సురేష్‌బాబు, ఆయన అనుచరుల దాడి, కుల దూషణ వాస్తవమేనని తేలింది. దీంతో సురేష్ బాబు పరారయ్యారు. పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు.

## ప్రభుత్వం తక్షణమే జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- సీపీఎం డిమాండ్**




**పలాస, ఏప్రిల్ 21(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం జీడి పంటకు కు గిట్టుబాటు ధర హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే మోహన్ రావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, జీడి బోర్డ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. జీడీకి గిట్టుబాటు ధర లేకపోవడంతో జీడి రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడిపప్పు ధర ఆకాశానికి అంటుతుంటే జీడి పిక్కల ధర పాతాళంలోకి పోతు దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీడికి గిట్టుబాటు ధర ప్రకటించకుండా నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జీడికి గిట్టుబాటు ధర ఎందుకు ప్రకటించడం లేదని వారు ప్రశ్నించారు. జీడి కి మద్దతు ధర ప్రకటించడం ద్వారా రైతాంగం జీడిపంటలు విస్తారంగా పండించడం ద్వారా జీడి పరిశ్రమలు అభివృద్ధి చెంది వేలాదిమంది కార్మికులకు ఉపాధి దొరుకుతుందని తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి మరిన్ని అనుబంధ పరిశ్రమలు వస్తాయని, వలసల నివారించబడతాయని అన్నారు. జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు చెల్లించి ప్రభుత్వమే ఆర్. ఎస్ . కె. ల ద్వారా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జీడి రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక జీడిపి క్కలు కొనుగోలు పూర్తయ్యే వరకు విదేశీయ జీడిపిక్కలను దిగుమతి నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లాలో ఐ టి టి ఏ ఏర్పాటు చేయాలని , జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీని అమలు చేయాలని, గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్. గణపతి, జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తేప్పల .అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు!

**-స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో వ్యవసాయం, పాడి, మత్స్య రంగాలలో అసమాన ఒప్పందాలు వద్దు**

**-అమెరికాతో చర్చల నుంచి వైదొలగండి!**

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు**

**పలాస, ఏప్రిల్ 21(వార్త):** అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతుండగానే భారతదేశానికి విచ్చేస్తున్న సందర్భంగా, "వాన్స్ గో బ్యాక్! భారతదేశం అమ్మకానికి లేదు!" అనే నినాదంతో సోమవారం కాశీబుగ్గలో గాంధీ విగ్రహం వద్ద ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే మోహన్ రావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తేప్పల అజయ్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంకం-యేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. భారతదేశంలోని రైతులు చట్టబద్ధమైన సేకరణతో కూడిన లాభదాయకమైన కనీస మద్దతు ధర కోసం పోరాడుతున్నారు. అదేవిధంగా, మొక్కజొన్న విషయంలో, జన్యుపరంగా మార్పులు చేసిన మొక్కజొన్న మరియు ఇథనాల్‌పై భారతదేశం యొక్క దిగుమతి నిషేధాన్ని తొలగించడానికి ఒత్తిడి ఉంది, దీని ద్వారా అమెరికాకు భారీ లాభాలు వస్తాయని భావిస్తున్నారు. సోయాబీన్, బాదం, పిస్తా, వాల్‌నట్, ఆపిల్ మరియు ఉద్యాన పంటలన్నీ అమెరికాకు చెందిన వ్యాపార సమూహాల కోరిక మేరకు చర్చలకు సిద్ధంగా ఉన్నాయి. అమెరికా నుండి చౌకైన పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ మొదలైన వాటిని భారతదేశంలో డంప్ చేయడానికి, మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగుతున్న వాణిజ్య చర్చలు ఒక ఉద్దేశపూర్వకమైన చర్య. ఇది భారతీయ రైతులకు ధరల పతనానికి దారి తీస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు లేదా పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోకుండానే అన్ని చర్చలు జరుగుతున్నాయి. ఇటువంటి ఒప్పందాలు అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను దెబ్బతీస్తాయి. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దృఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి వచ్చాయి కానీ భారతదేశం లొంగిపోయి తన జాతీయ ప్రయోజనాలను వదులుకోవాలని నిర్ణయించుకుంది. ముఖ్యంగా, కెనడా మరియు మెక్సికోలు తమ ఎగుమతుల్లో 70 శాతానికి పైగా అమెరికాకు చేస్తున్నప్పటికీ ఎదురుదాడి చేయడానికి వెనుకాడలేదు. భారతదేశం తన ఎగుమతుల్లో దాదాపు 18 శాతం అమెరికాకు చేస్తున్నప్పటికీ అమెరికా బలవంతపు వ్యూహాలను ఎదుర్కోవడానికి భారతదేశం నిరాకరించడం సిగ్గుచేటని వారన్నారు. వ్యవసాయంతో పాటు, సాధారణ ఔషధాల నుండి ఆటో విడిభాగాలు మరియు ఈ రంగాలలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు వివిధ రంగాలలో ఉన్న ఎం ఎస్ ఎం ఈ ల ప్రయోజనాలు కూడా తీవ్రంగా దెబ్బతిననున్నాయని వారన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పూర్తిగా లొంగిపోయినందుకు వ్యతిరేకంగా జరిగే ఈ నిరసనలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కే. బాలాజీ రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ .గణపతి, ఎన్ డిల్లేశ్వరి, జె, భాగ్యలక్ష్మి డి .కామేశ్వరరావు, వి.కృష్ణ, ఎ. వీరస్వామి, తులసీదాస్, సౌర్ర.ధర్మారావు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ జంగమయ్య మృతి



**మందస, ఏప్రిల్ 21(వార్త):** మందస మండలంలోని భేతాళపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ బైపల్లి జంగమయ్య మరణించారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మజ్జి తులసీదాసు ముఖ్య అనుచరులలో జంగమయ్య ఒకరిగా ఉంటూ, మజ్జి నారాయణరావు, మజ్జి శారదమ్మలతో కలసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ముఖ్య భూమిక పోషించారు. చివరి శ్వాస విడిచే వరకు కాంగ్రెస్ పార్టీని వీడని జంగమయ్య ఇక లేరని తెలిసిన తరువాత ముఖ్య కార్యకర్తలు ఆతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, అతని కుటుంబ సభ్యులకు ఓదార్చారు.

# వైఎస్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**-జిల్లా పార్టీ అధ్యక్షుడు**

**ధర్మాన కృష్ణదాస్ డిమాండ్**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 21(వార్త):** శ్రీకాకుళం రూరల్ మండలం బైరి గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటనపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధమైన చర్యలను అణచివేయాలని జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ తక్షణమే చొరవ తీసుకోవాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ "వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్రానికి చేసిన సేవలు మరిచిపోలేనివి. ఆయని విగ్రహంపై దాడి చేయడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాక, సామాజిక శాంతికి భంగం కలిగించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య" అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను సహించబోమని, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## వైఎస్ విగ్రహం కూల్చివేత పైశాచికం

**-పీఏసీ సభ్యుడు తమ్మినేని సీతారాం**

**ఆముదాలవలస, ఏప్రిల్ 21(వార్త):** శ్రీకాకుళం జిల్లా బైరి జంక్షన్ వద్ద నిర్మించిన దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూల్చివేసిన ఘటన బాధాకరమని వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి, చట్టపరంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. 108, ఫీజు రియంబర్స్మెంట్, పలు సంక్షేమ పథకాల అమలుతో తెలుగు నేలపై చిర స్థాయిగా నిలిచారన్నారు. దివంగర సీఎం రాజశేఖర్ రెడ్డి మరణంతో వందలాది గుండెలు ఆగాయన్నారు. ఇటువంటి మహోన్నత వ్యక్తి విగ్రహాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ఆదరాభిమానాలతో ఏర్పాటు చేసుకున్నారన్నారు. వైయస్సార్ జయంతి, వర్ధంతి సందర్భంగా, ఆయా రోజుల్లో పన్నుల పండుగగా తమ అభిమాను నేతను స్మరించుకుంటున్నారని వివరించారు. పార్టీలకు అతీతంగా కోట్లాదిమంది మదిలో శాశ్వత స్థానం ఏర్పరచుకున్న మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని నేలపాలు చేయటం బాధాకరం అన్నారు. పైశాచిక ఆనందం పొందటం కోసం దైవాంశ సంభూతుడిగా భావించే దివంగత సీఎం వైయస్సార్ విగ్రహాన్ని నేలమట్టం చేసిన వ్యక్తులు, తమ తప్పును తెలుసుకోవాలన్నారు. ఎక్కడైతే నేల కూల్చారో, అదే చోట విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించి, ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు కూడా ఇటువంటి అనైతిక చర్యలను ముక్తకంఠంతో ఖండించాలని మాజీ స్పీకర్ డిమాండ్ చేశారు.

# మానవతకు మరో కోణం 'సెన్సిటివ్ రైడర్స్'

**-కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21(వార్త):** దేశంలో సరికొత్త మానవీయ ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. "సెన్సిటివ్ రైడర్స్" పేరుతో ఈ వినూత్న కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమైంది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు.. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సెన్సిటివ్ రైడర్ కార్యక్రమంలో శబ్దం, ర్యాష్ డ్రైవింగ్, వేగంగా వాహనంగా నడపడం, సడెన్ గా బ్రేక్ వేయడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మళ్లీ తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. వారి సమస్యను పరిష్కరించేందుకు "సెన్సిటివ్ రైడర్స్" ఓ గొప్ప, వినూత్న కార్యక్రమం అవుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.




### అసలు ఏమిటి ఈ సెన్సిటివ్ రైడర్స్

సాధారణంగా గుండె జబ్బులు, తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న వారు, హృద్రోగులు, కంటి శుక్లాలు, భావోద్వేగాలను నియంత్రించుకోలేని వారు, గర్భవుతులు, ఆపరేషన్ పూర్తయిన వారిని వైద్యులు వాహనాలు నడపవద్దని సూచిస్తారు. వీరు వాహనం నడిపేటప్పుడు వెనక నుంచి ఎవరైనా గట్టిగా హారన్ కొట్టినా... పెద్ద సౌండ్ చేసిన మళ్లీ హార్ట్ స్ట్రోక్ రావడం కానీ... ఒకేసారి భయపడి వారు కిందపడిపోవడం కానీ జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా నియంత్రించాలని "సెన్సిటివ్ రైడర్స్" కార్యక్రమానికి జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకారం చుట్టింది. ఈ వినూత్న కార్యక్రమంలో వాహనానికి సెన్సిటివ్ రైడర్స్ స్టిక్కర్ అంటిస్తారు. ఈ స్టిక్కర్స్ వేసిన దగ్గర గట్టిగా హారన్ కొట్టవద్దని... వేగంగా వాహనాలు నడపవద్దని వాహనదారులకు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంవల్ల భావోద్వేగ, వైద్య సంబంధిత సమస్యలు లేదా ఆత్మవిశ్వాస లోపం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న వ్యక్తులకు రోడ్లపై మరింత భద్రత ఉంటుందని జె సి ఐ విశాఖ స్టీల్ సిటీ అధ్యక్షురాలు, 'ది వింగ్స్ ఆఫ్ మైండ్' స్థాపకురాలు రమ్యా అగస్తి వెల్లడించారు.

### ప్రారంభించిన కేంద్రమంత్రి

"సెన్సిటివ్ రైడర్స్" ప్రచారంలో భాగంగా ప్రత్యేక గుర్తింపు చిహ్నాన్ని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఇతర డ్రైవర్లు... ఈ రైడర్స్ పట్ల మరింత జాగ్రత్తగా, ఓర్పుతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి వెల్లడించారు. సెన్సిటివ్ రైడర్స్‌కు విమానాశ్రయాల్లో అనుకూలమైన, మౌలిక వసతులు కల్పించాలని... విశాఖ స్టీల్ సిటీ అధ్యక్షురాలు రమ్యా అగస్తి కేంద్రమంత్రిని కోరారు. ఇది వారిలో ప్రయాణ ఆందోళన తగ్గించి, మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగించేందుకు దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి హ్యాష్ ట్యాగ్ ద్వారా సోషల్ మీడియాలో విస్తృత క్యాంపెయిన్ కల్పిస్తారు. సహనంతో కూడిన సమాజ నిర్మాణం మనందరి బాధ్యతని రమ్యా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇచ్ఛాపురంలో తాగునీటి సరఫరాకు చర్యలు

**-కేంద్ర మంత్రి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం**

**-ఉద్దానం ప్రాజెక్టు నుంచి మున్సిపాలిటీకి నీరు**

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో గత 20 రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్య పై కేంద్ర పౌర విమానయానా శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా స్పందించడంతో యంత్రాంగం కదిలింది .ఆయన సూచనతో ఉద్దానం ప్రాజెక్టు నుండి మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా చేసేందుకు చర్యలుప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ ఆదేశాల మేరకు కమిషనర్ రమేష్ బాహుదానదిలో పరిశీలన చేశారు. ఉద్దానం ప్రాజెక్టు నుండి నీటి సరఫరాకు అనువైన క్షేత్ర పర్యటన చేపట్టారు .కార్యక్రమంలో ఏ ఈ పలికల కామేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర మంత్రికి జ్ఞాపిక అందజేత

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21(వార్త):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు ప్రత్యేక జ్ఞాపిక అందజేశారు. ఇచ్ఛాపురం లో పర్యటించిన మంత్రి కి 23 వ వార్డు బేల్లుపడా కాలనీ కి చెందిన శాసన శేఖర్ ప్రత్యేకంగా తయారుచేసి న ఫోటో అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో కలిసిన ఫోటో ను వాల్ ఫోటో ఫ్రేమ్ తయారు చేసి అందజేశారు. అలాగే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాలం అశోక్ కు కూడా ఇదే తరహా జ్ఞాపిక అందజేశారు.

## ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21(వార్త):** విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు సమావేశం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ఉచిత విద్యా విధానాన్ని అందించాలని ప్రభుత్వ ఆదేశాలను ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలతో చర్చించారు. ప్రభుత్వ వెబ్ సైట్ లో ఒకటవ తరగతికి అర్హత గల పేద విద్యార్థులను నమోదు చేయవలసిందిగా సూచించారు. ఈ సదవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కూరమాన అప్పారావు, విశ్వనాథ్ కోరారు. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం అర్ సి సిబ్బంది, సి అర్ ఎం టి లు పాల్గొన్నారు.

## వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలి



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21(వార్త):** పంజావీది మున్సిపల్ ప్రైమరీ స్కూల్ లో జరిగిన, పేరెంట్స్ కమిటీ మీటింగ్ లో ఎమ్ ఇ వో అప్పారావు, మాట్లాడు తూ విద్యార్థులు పట్ల, తల్లి తండ్రులు బాధ్యతగా వేసవి సెలవులు లో, పిల్లలు చే , ప్రతీ రోజు,హెూం వర్క్ చెయించటం, స్కూల్ వాట్సాప్ గ్రూపు లను, టీచర్లు ఇచ్చే వర్క్ లను, తల్లి తండ్రులు తప్పక, పిల్లలు చే పాటించేటట్టు చెయ్యటం, అలాగే ప్రభుత్వ బడులలో బోదన, ప్రవేశాలు ఆవశ్యకత ను పిల్లలు కు, పేరెంట్స్ కు, ఉపాద్యాయులు వివరించి చెప్పారు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బచ్చు.దొరబాబు రెడ్డి యస్.ఏ స్కూల్ టాపర్స్ కు ప్రైజ్ లు,యం.డి.యం ,ఆయమ్మలకు చీరలు పంపిణీ చేసారు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాద్యాయులు, పిల్లలు, పేరెంట్స్, కమిటీ మెంబెర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి వీల్ చైర్ అందజేత

**మందస, ఏప్రిల్ 21(వార్త):** మందస మండలం లోని సువర్ణపురం పంచాయతీ చిన్నసువర్ణపురం గ్రామానికి చెందిన అడ్డి పోతయ్య నేషనల్ హైవేపై టీ కొట్టు నడు పుకుంటూ జీవనో సాగిస్తుండేవాడు. ఇటీవల జరిగిన లారీ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన పోతయ్య ఒక కాలును పోగొట్టుకున్నాడు. ఈ విషయం తెలుసు కున్న సొండిపూడి గ్రామానికి చెందిన మదర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు బాధితుని అత్యవసరమైన వీల్ చైర్ ని అందజేశారు. కార్యక్రమంలో అల్లుమల నారా యణరావు, ఔగాన ఈశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు మల్లారెడ్డి జ్యోతి పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546